## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శుక్రవారం 24 జనవరి 2025 పేజీలు : 7 వెల : 2.00


## రైలు కింద నలిగి 12 మంది దుర్మరణం...



మహారాష్ట్రలోని జల్గావ్ జిల్లా పరందా రైల్వే స్టేషన్ సమీపంలో ఘోరం జరిగింది. పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న కొందరు ప్రయాణికులు బోగీకి నిప్పంటుకుందనే వదంతులతో కిందకు దూకారు. అటుగా వచ్చిన కర్ణాటక ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో 12 మంది అక్కడికక్కడే మృతిచెందగా.. 35 మంది గాయపడ్డారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల్లో ఓ బాలుడు, ముగ్గురు మహిళలున్నారు. ఈ ఘటనపై జల్గావ్ ఎస్పీ డాక్టర్ మహేశ్వర్‌రెడ్డి 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆయన అందజేసిన వివరాల ప్రకారం జల్గావ్ నుంచి బయలుదేరిన పుష్పక్ ఎక్స్‌ప్రెస్ సాయంత్రం 5 గంటల సమయంలో పరందా స్టేషన్ సమీపానికి రాగానే.. జనరల్ బోగీ చక్రాల వద్ద నిప్పురవ్వలు వచ్చి, పొగ రేగింది దీంతో.ఓ ప్రయాణికుడు "బోగీకి నిప్పంటుకుంది" అంటూ అరిచాడు. అది విని కంగారు పడ్డ ప్రయాణికులు చైన్ లాగారు. రైలు ఆగడంతో సుమారు 50 మంది ప్రయాణికులు రైలులోంచి కిందకు దిగారు. పుష్పక్ ఎక్స్‌ప్రెస్ సరిగ్గా ఓ భారీ కల్వర్టు వద్ద ఆగడంతో.ఒకవైపు సేఫ్టీవాల్, లోయను తలపించే కాలువ.. మరోవైపు రెండో ట్రాక్ ఉన్నాయి. దీంతో.ప్రయాణికులు ట్రాక్ ఉన్న వైపు దిగి.నిప్పురవ్వలు వచ్చిన ప్రాంతాన్ని పర్యవేక్షిస్తూ.అక్కడే నిలబడ్డారు. అంతలో మృత్యుశకటంగా కర్ణాటక ఎక్స్‌ప్రెస్ వారు నిలబడ్డ ట్రాక్ వైపు గంటకు 130 కిలోమీటర్ల వేగంతో దూసుకువచ్చింది. ప్రయాణికులు తేరుకుని, పక్కకు తప్పుకొనేలోపే.. ట్రాక్‌పై ఉన్నవారిని ఢీకొంటూ.వారిని కొంత దూరం ఈడ్చుకెళ్లింది. ఈ ఘటనలో 12 మంది అక్కడికక్కడే మృతిచెందారు. మృతుల్లో పదేళ్ల వయసున్న ఓ బాలుడితోపాటు.. ముగ్గురు మహిళలున్నారు. మరో 10 మందికి గాయాలయ్యాయి.మిగతావారు జరిగిన దారుణాన్ని అర్థం చేసుకునేలోపు.. మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. పలు మృతదేహాల చేతులు, కాళ్లు తెగి.రక్తపు ముద్దలు ట్రాక్‌పై దర్శనమిస్తూ.బీభత్సమైన దృశ్యాలు కనిపించాయి.పోలీసులు కూడా తొలుత 11 మంది మృతిచెందారని భావించారు. అయితే.. ఆస్పత్రిలో శరీర భాగాలను మృతదేహాల వారీగా జతచేయగా.12 మంది చనిపోయినట్లు తేలిందని ఎస్పీ మహేశ్వర్‌రెడ్డి వివరించారు.క్షతగాత్రులను పచోరాలోని బృందావన్ ఆస్పత్రికి తరలించారు. వారికి మెరుగైన చికిత్స అందించాలని మహారాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.సంఘటనాస్థలిని జల్గావ్ ఎంపీ స్మితావాఘ్, మాజీ ఎంపీ ఉన్మేశ్‌పాటిల్, జిల్లా కలెక్టర్ ఆయుష్ ప్రసాద్, ఐజీ దత్తాత్రేయ కరాలే సందర్శించారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.అగ్నిప్రమాదమేమీ జరగలేదని, కేవలం వదంతులతోనే దారుణం జరిగిందన్నారు. మృతులంతా జనరల్ కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణిస్తున్నవారేనని వివరించారు. ఈ ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఘటన సమాచారం అందగానే ఎనిమిది అంబులెన్స్‌లను పంపించాం. మంత్రి గిరీశ్ మహాజన్, ఇతర అధికారులు సంఘటనాస్థలికి చేరుకున్నారు. క్షతగాత్రులకు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో మెరుగైన చికిత్స అందిస్తున్నాం" అని ఎక్స్‌లో పోస్టు చేశారు. మహారాష్ట్ర సర్కారు తరఫున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందిస్తామన్నారు.

## మహాకుంభమేళా..

### 10 కోట్లకు పైగా భక్తుల పుణ్యస్నానాలు




ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాతో ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కళకళలాడుతోంది. ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఇప్పటివరకు త్రివేణి సంగమంలో 10 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది.గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన పుణ్యస్నానాలపై ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. రోజురోజుకు భక్తుల సంఖ్య పెరుగుతోందని తెలిపింది. ఇప్పటివరకు త్రివేణి సంగమంలో 10 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని వెల్లడించింది. గురువారం మధ్యాహ్నం వరకు 30 లక్షల మంది పుణ్యస్నానాలు చేసినట్లు తెలిపింది.మకర సంక్రాంతి రోజు దాదాపు 3.5 కోట్ల మంది సంగమంలో స్నానాలు ఆచరించారు. 1.7 కోట్ల మంది పౌష్ పూర్ణిమ వేడుకలో పాల్గొన్నారు. దీంతో పండుగల వేళలో స్నానాల ప్రదేశంలో భక్తుల సంఖ్యపై పరిమితులు విధించింది. మిగిలిన రోజుల్లో ఎలాంటి ఆంక్షలు అమలులో ఉండవు. అయితే.. ఈ సారి కుంభమేళాకు 45 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పటివరకు 10 కోట్ల మందికి పైగా భక్తులు వచ్చినట్లు తెలుస్తోంది.జనవరి 13న మొదలైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు మొత్తంగా 45 రోజుల పాటు జరగనుంది. విదేశాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ కార్యక్రమం 12 లక్షల తాత్కాలిక ఉద్యోగాలు సృష్టించింది. తాత్కాలిక వైద్య శిబిరాలతో 1.5 లక్షల మంది నర్సులు, పారామెడిక్స్, ఇతర వైద్య సిబ్బందికి అవకాశాలు లభించాయి.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య కలకలం రేపుతుంది. ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న చరణ్ సడెన్‌గా కాలేజ్ బిల్డింగ్‌పై నుంచి దూకేశాడు.క్లాస్ రూం నుంచి బయటకు వచ్చి.. అంతా చూస్తుండగానే మూడో అంతస్తు రెయిలింగ్ నుంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడ్డ అతడిని ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గం మధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు. అయితే విద్యార్థి ఆత్మహత్యకు కారణాలు ఇంకా తెలియలేదు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు కాలేజ్ ఎదుట ఆందోళనను నిర్వహించాయి.ఇంటర్ విద్యార్థి చరణ్ ఆత్మహత్య చేసుకున్న తీరు అందరిని కలచివేసింది. ఈ హృదయ విదారక ఘటన కాలేజీ సెక్యూరిటీ కెమెరాలో రికార్డయింది. ఓ ప్రైవేట్ కాలేజీకి చెందిన విద్యార్థి ఉదయం 10:15 గంటల సమయంలో అకస్మాత్తుగా తరగతి మధ్యలో బయటకు వచ్చి ఈ చర్యకు పూనుకున్నాడు. విద్యార్థి క్లాస్ రూమ్ నుంచి బయటకు వచ్చిన తర్వాత భవనం అంచుపై నుంచి దూకినట్లు సీసీటీవీ ఫుటేజీలో కనిపించింది.ఘటన జరిగిన సమయంలో క్లాస్‌లో పాఠాలు జరుగుతున్నాయి. ఆ విద్యార్థి ఎలాంటి కమ్యూనికేషన్ లేకుండా క్లాస్ నుంచి వెళ్లిపోయినట్లు వీడియోలో స్పష్టంగా కనిపించింది. ఆ తర్వాత నేరుగా భవనం అంచుకు చేరుకుని మూడో అంతస్తు నుంచి కిందకు దూకాడు. విద్యార్థి ఈ చర్య పాల్పడ్డ వెంటనే, అతని సహవిద్యార్థులు బయటికి పరిగెత్తారు. హుటాహుటీన విద్యార్థి చరణ్‌ను ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు.ఈ ఘటన వెనుక కారణాలు ఇంకా తెలియరాలేదు. అనేక కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విద్యార్థిని ఆత్మహత్యకు ఎందుకు పాల్పడ్డాడనే దానిపై ఆరా తీస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లోనూ లోతుగా విచారణ జరుపుతామని పోలీసులు తెలిపారు. అలాగే విద్యార్థి మానసిక స్థితిపై కుటుంబ సభ్యులు, స్నేహితులతో మాట్లాడి సమాచారం సేకరిస్తున్నారు.

## భార్యను చంపిన భర్త

### విచారణలో విస్తు పోయే నిజాలు




హైదారాబాద్ మీర్ పేటలో భార్యను చంపి ముక్కలు ముక్కలుగా నరికిన కేసు విచారణలో విస్తు పోయే నిజాలు బయటకు వస్తున్నాయి. పోలీసుల అదుపులో ఉన్న నిందితుడు గురుమూర్తి తన భార్యను ఎలా చంపాడు..ఆ తర్వాత ఏం చేశాడో విచారణలో చెప్పిన విషయాలు అతిభయానకంగా ఉన్నాయి. భార్యపై అనుమానంతో జనవరి 16న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పక్కా ప్లాన్ ప్రకారమే నిందితుడు తన భార్యను చంపాడు. ఆ రోజు కూడా గురుమూర్తి, వెంకట మాధవి గొడవపడ్డారు. దీంతో ఆవేశంలో ఉన్న గురుమూర్తి ఆమెను హత్య చేశాడు. ఈ విషయం ఎక్కడ బయటపడుతుందోనని భయపడి సాక్ష్యాలు లేకుండా చేయాలనుకున్నాడు. ముందుగా భార్య డెడ్?బాడీని మటన్?కొట్టే కత్తితో ముక్కలు ముక్కలుగా నరికాడు. ఎముకల నుంచి మాంసాన్ని వేరు చేశాడు. మొత్తం మాంసాన్ని ఇంట్లో ఉన్న కుక్కర్?లో దఫదఫాలుగా వేసి ఉడికించి పీస్?పీస్?చేశాడు. తర్వాత ఎముకలను కాల్చివేశాడు. తర్వాత పొడిగా చేశాడు. వీటన్నింటిని కవర్లలో వేసుకొని ఒకే చోట వేస్తే దొరికిపోతానని డ్రైనేజీల్లో, మీర్?పేట చందచెరువులో కలిపాడు. భార్యను చంపడానికి ముందు గురుమూర్తి ప్రాక్టీస్?కోసం కుక్కను చంపాడని తెలుస్తోంది.

## పట్టపగలే ఆటో డ్రైవర్ దారుణ హత్య



**-ఇరువురి మధ్య ఘర్షణ అక్రమ సంబంధమే కారణం..!**

**హనుమకొండ జిల్లా జనవరి 23(మనవార్త ప్రతినిధి):**హన్మకొండ జిల్లా సుబేదారీ పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో హన్మకొండ ఏ సి పి దేవేందర్ రెడ్డి, మాట్లాడుతూ బుధవారం జరిగిన మర్డర్ కేసు లో నిందితుడు అయినా ఏనుగు వెంకటేశ్వర్లు తండ్రి లేట్ మల్లయ్య, వయస్సు: 47 సంలు, కులం: ఎస్సీ-మాల, వృత్తి ఆటో డ్రైవర్ ఇ.నెం 2-85, అయోధ్యాపురం రోడ్, మడికొండ గ్రామం, ఖాజీపేట్ మండలం, హనుమకొండ అను వ్యక్తి హన్మకొండ బస్టాండ్ లో ఉన్నాడని సమాచారం తో నిందితుణ్ణి సుబేదారీ పోలీస్ లు అదుపులోకి తీసుకొని విచారించగా, హత్య కు గురి అయినా మాచర్ల రాజు కుమార్ మరియు నిందితుడు మడికొండ కు చెందినా ఒక మహిళతో ఇద్దరు అక్రమ సంబంధం పెట్టుకొని ఇద్దరి మధ్యన ఘర్షణ పడి నిందితుడు రాజ్ కుమార్ పై కక్ష్య పెంచుకొని ఎలాగైనా అతన్ని చంపాలని పంతం వేసుకొని తన ఆటో లో కత్తి పెట్టుకొని రాజ్ కుమార్ ను ఫాలో అవుతూ బుధవారం రోజున ఉదయం 11.40 గంటలకు సదరు రాజ్ కుమార్ తన ఆటో లో హన్మకొండ నుండి మడికొండ కు వెళ్ళుతుండగా, అదాలత్ లోని డీ-మార్ట్ ఎదురుగా నిందితుడు రాజ్ కుమార్ ను అడ్డగించి గొడవ పడి కత్తితో కడుపులో, ఛాతీలో పొడిచి చంపి ఆటో వేసుకొని పారిపోయాడు.హత్య కు ఉపయోగించినా ఆటో, కత్తి మరియు సెల్ ఫోన్ చూపించగా పోలీస్ లు స్వాధీన పర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఫని, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు బాయ్ లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోగులు, కుటుంబ సభ్యులు



**జహీరాబాద్, జనవరి 23 (మన వార్తా):** ఆసుపత్రిలో వార్డు బాయ్ లు సహకరించక రోగులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి సమస్య జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఓ కుటుంబానికి ఎదురైంది. వయో భారిన పడిన ఓ మహిళ వైద్య చికిత్సల కొరకు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేరింది. నడవలేని ఆ అనారోగ్యురాలిని ఆయా వైద్య పరీక్షల కొరకు ఆసుపత్రి స్ట్రెక్చర్ పై పడుకోబెట్టి, మొదటి అంతస్తు నుండి గ్రౌండ్ ఫ్లోర్ కు, మళ్ళీ తిరిగి కింది నుండి పై అంతస్తు పైకి అనారోగ్యం భారిన పడ్డ మహిళ భర్త, కుటుంబ సభ్యులు కలిసి తోసుకుంటూ తీసుకెళ్ళారు. అనారోగ్యానికి గురి అయిన మహిళ భర్త కూడా వయో వృద్ధుడు, కుటుంబ సభ్యులు కూడా వయోవృద్ధులు కావడంతో పేషంటును అక్కడ, ఇక్కడ తిప్పడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ కు సమాచారం ఇవ్వగా, సిబ్బందితో మీటింగు పెట్టి సూచనలు చేస్తానని అన్నారు.

## యాదగిరిగుట్టలో ప్రజాపాలన సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని 7 , 8 వార్డులలో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ , వార్డు సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు. మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు , అప్పులను సరి జేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు. కొత్త రేషన్ కార్డు ఇవ్వడం తోపాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు. అదేవిధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు , ఇందిరమ్మ ఇల్లు , ఆత్మీయ భరోసా , ఇస్తామన్నారు. గుట్టలకు , కొండలకు , రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి 12000 ఇవ్వబోతున్నాం. మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు 5 లక్షలతో కట్టిస్తామన్నారు. ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి , ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు. ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయి. జనవరి 26 కు కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం. ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని , మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం. గ్యాస్ సిలిండర్లు 500 కే ఇస్తున్నామన్నారు. ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సోనియా గాంధీ , రాహుల్ గాంధీ ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాగినేనిపల్లి గ్రామ సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్..




**–ప్రతి నిరుపేద కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంది..**

**–ఆలేరు శాననభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామ సభలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య మూడవ రోజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్యకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి , డిఆర్డిఓ నాగిరెడ్డి , ఇతర ప్రజాప్రతినిధులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి...




**నిజాంపేట్,జనవరి 23,(మన వార్తా ప్రతినిధి రాజు)**

నిజాంపేట్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ కౌసల్య కాలనీలో కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ అధ్యక్షతన ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డు అప్లై చేసిన దరఖాస్తుదారుల పేర్లు వార్డ్ ఆఫీసర్ ప్రియాంక చదివి వినిపించారు. అదేవిధంగా కొత్త దరఖాస్తుదారులకు రశిదులను కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ చేతుల మీదిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎం సి అధికారులు మరియు కాలనీ వాసులు పాలొగొన్నారు.

## వివిధ కాలనీ సందర్శించి కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్



**మల్కాజ్గిరి జిల్లా జనవరి 23 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని మచ్చ బొల్లారం 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్. తుర్కపల్లి,గోపాల్ నగర్, హరిజన్ బస్తి,డ్రైనేజ్ డ్రాయిన్ లైన్లు నీటి సరఫరా లైన్లో కోసం సందర్శించారు. పనుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని పంచదార సిద్ధం చేసి వివరాలు అందించాలని అధికారులకు ఆదేశించారు. సంబంధిత అధికారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలోఎయిర్ పోర్ట్ అథారిటీ బృందంతో కలిసి ఎయిర్పోర్ట్ ప్రతిపాదిత స్థలం లో
# పర్యటించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 23 ( మన వార్తా ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం గరిబ్ పేట పరిసర ప్రాంతాలలో ఎయిర్ పోర్ట్ అథారిటీ సర్వే అధికారుల బృందంన్ని కలిసిన కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ సందర్భంగా వారు సర్వే అధికారులతో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు కు నా భాద్యతగా నేను కృషిచేస్తున్నాను అని ఈ ప్రాంతం ఇండస్ట్రియల్ క్యారీడార్ గా ఉంది అని కేటిపిఎస్,నవభరత్, ఎన్ఎండీసీ,పవార్ ప్లాంట్,సింగరేణి కొల్ మైన్స్, లాంటి కంపెనీలు,అదేవిధంగా ఈ జిల్లా బోర్డర్స్ గా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ ఘడ్,ఒరిస్సా,రాష్ట్రాలకు కనెక్ట్ విటిగా ఉందని, ఇటీవల ఈ ప్రాంతాన్ని కార్పొరేషన్ గా కూడా ప్రకటించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధి కోసం అన్ని విధాలుగా నాకు సహకరిస్తుందని మీరు కూడా ఈ ప్రాంత అభివృద్ధిలో భాగంగా ఎయిర్ పోర్ట్ అన్ని విధాల ఈ ప్రాంత వాసులకు మరియు ఉమ్మడి జిల్లా వాసులకు ఇండస్ట్రియల్ క్యారీడర్స్ కలిగిన ఈ ప్రాంతానికి ఎంతో అవసరమని వారు సర్వే బృందానికి తెలిపారు ఈ కార్యక్రమంలో వారితోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా , ఆర్డీవో మధు, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి మున్సిపల్ కమిషనర్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## భువనగిరి ఆలేరు నియోజక వర్గాలను అభివృద్ధి చేస్తాం..



**–కుంభం అనిల్ బీర్ల ఆయిలయ్య మీకు దొరకడం మీ అదృష్టం..**

**–ఈనెల 26 వ తారీకున రైతు భరోసా ఎకరాకు 6 వేలు..**

**–వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మెన్ కునకుంట్ల రేఖ బాబురావు మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు , భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథులుగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయా శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ డైరెక్టర్ లచే రమణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మీ నియోజక వర్గాలను సశ్యశామలం చేసే ఎమ్మెల్యేలు మీకు దొరకడం అదృష్టమన్నారు. నిరంతరం ప్రజలల్లో ఉండి కష్టపడే ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , బీర్ల అయిలయ్య అని అన్నారు. తప్పకుండా భువనగిరి ఆలేరు నియోజకవర్గాలను అభివ్రుద్ధి చేసే భాధ్యత నాది అని అన్నారు. గత ప్రభుత్వం చేయని రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. 21వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసే కార్యక్రమం సిఎం రేవంత్ రెడ్డి తన బుజాలపై వేసుకున్నారన్నారు. ఎన్ని కష్టాలున్న రైతన్నలను నేతన్నలను మరవద్దని సిఎం అన్నారని గుర్తుచేసారు. విప్లవాత్మక నిర్ణయం తీసుకొని రైతు అమ్మిన వడ్లకు 3 రోజుల్లో డబ్బులు కాతాల్లో జమ చేసామని అన్నారు. జనవరి 26 వ తారీకున రైతు భరోసా ఎకరాకు 6 వేలు రూపాయలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తారని అన్నారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వనందుకు సిగ్గుతో తల దించుకోవాలని అన్నారు. ఈ ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పోయిందని ప్రతీ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు అడ్డు పడుతున్నారని మండిపడ్డారు.బిఆరెస్ పార్టీ నాయకులకు తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అవ్వడం వారికి ఇష్టం లేదని , మహిళలు సంతోశంగా ఉండడం ఇష్టం లేదని, రైతులు సంతోషంగా ఉండడం నచ్చడం లేదని అన్నారు. మొదటిసారి సన్నా వడ్లకు రూ. 500 బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. పల్లెపాడు వద పది ఏళ్లుగా ఆగి ఉన్న కాలువను పూర్తి చేసి చెరువులను నింపి రైతులకు నీరు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , పట్టణ మండల పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్ , ఎలిమినేటి కృష్ణారెడ్డి , కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రభుత్వం విఫలం బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు
# సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 23 (మన వార్త ప్రతినిధి)**

ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో బిఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా మాట్లాడుతు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి నేటికి అట్టి హామీలు అమలు చేయలేదని ప్రజా పాలన సభలో అధికారులను నిలదీశారు రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పి పుచ్చుకునేందుకు గ్రామ సభల పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు. ప్రజాపాలనకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయ జోక్యం లేకుండా గ్రామ సభల ద్వారా నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ సుజాతనగర్ మండలంలో జరుగుతున్న గ్రామ సభలలో సుజాతనగర్ మండలంలో సభలు నిర్వహిస్తున్నారు అదే విధంగా నిజమైన లబ్ధిదారు లిస్టులో పేర్లు రాకుండ కొంతమంది రాజకీయ నాయకులు అధికారులు కుమ్మక్కై వాళ్ళ రాజకీయ పార్టీల సంబంధించిన వారి పేర్లు వారి అనుచరుల పేర్లు మాత్రమే లిస్టులో వస్తున్నాయని ఉపాధి హామీ వారు సర్వే చేసిన లిస్టులో కొంతమంది చనిపోయిన వారి పేర్లు కూడా వస్తున్నాయి కావున మరోసారి అలా పక్షపాతం లేకుండా అర్హులైన పేదలందరికీ వచ్చేటట్టుగా రాజకీయ జోక్యం లేకుండా ఉండాలని ప్రభుత్వాధికారులకు హెచ్చరించారు.

## రాందేవ్ ఆస్పత్రి ప్రాంగణంలో నూతనంగా గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగాన్ని ప్రారంభించిన డైరెక్టర్ విక్రమ్ దేవ్ రావు



**కూకట్పల్లి జనవరి 23 (మన వార్త ప్రతినిధి)**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని రాందేవ్ మెమోరియల్ హాస్పిటలో రాణి కుముదిని దేవి 114 వ జయంతిని పురస్కరించుకొని నూతన గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాన్ని మొదలు పెట్టారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ప్రాంగణంలో రాణి కుముదిని దేవి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం విక్రమ్ దేవ్ రావు మాట్లాడుతూ వంద ఏళ్ళ క్రితమే మహిళా సాధికారిత కోసం పాటుడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆమె స్ఫూర్తి తోనే రాందేవ్ రావ్ అస్పత్రి లో వైద్య సేవలని పేదలకు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గ్యాస్ట్రోఎంట్రాలజీ వైద్య నిపుణులు డాక్టర్ పబ్బిశెట్టి వెంకటేష్, ఎండి డాక్టర్ కమలాకర్, అస్పత్రి డైరెక్టర్ లు రన్తి దేవ్ , మీరా రావు , జ్యోతి రావు , ప్రశాంత్ రెడ్డి , అపర్ణ రావు , అస్పత్రి సి ఈ ఓ యోబు , డాక్టర్ అనంత రెడ్డి , డాక్టర్ ఛాయదేవి , ఇతర డాక్టర్ లు సిబ్బంది పాల్గొన్నారు.

## నేతాజీ దేశానికి చేసిన సేవలకు ప్రతి భారతీయుడు గర్వపడాలి



**–బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ..**

**–బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలు..**

**వేములవాడ జనవరి 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

దేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలకు ప్రతీ భారతీయుడు గర్వపడాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు.స్వాతంత్ర సమరయోధులు సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.బిజెపి పట్టణ అధ్యక్షుడు డా,రాపెల్లి శ్రీధర్, బిజెపి నాయకులతో కలిసి ఆయన సుభాష్ నగర్ లోని సుభాష్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ... చరిత్రలో జయంతి తప్ప, వర్ధంతి లేని మహానీయుడు, గొప్ప స్వాతంత్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. యువతలో స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని నింపిన మహనీయున్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాన్నారు. . దేశ భక్తి, సంస్కృతి, సేవ లాంటివి ప్రతి ఒక్కరిలో ఉండాలని.. మనం నేతాజీకి ఇచ్చే నిజమైన నివాళి ఇదేనంటూ ఆయన పేర్కొన్నారు. కార్యక్రమం లో బిజెపి జిల్లా కార్యదర్శి రేగుల మల్లికార్జున,, జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, సీనియర్ నాయకులు,, సంటి అంజిబాబు,సంటి మహేష్, కృష్ణ స్వామి, రేగుల రాజు, నామాల శేఖర్,బిల్లా కృష్ణ,బోనాల శివ, యస్వంత్, నృత మహేష్, రంజిత్ రెడ్డి, సిహెచ్ శివ, తడుక రాజు వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా రిపోర్టర్ రాజేందర్..



**వేములవాడ జనవరి 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**ఓ గర్భిణీ స్త్రీ కి అత్యవసరంగా బ్లడ్ కావాలని తెలియజేయడంతో వేములవాడ పట్టణానికి చెందిన సంటి రాజేందర్ ( రిపోర్టర్) , చందుర్తి గ్రామానికి చెందిన నేరెళ్ల సాయి కృష్ణ అనే ఇద్దరు యువకులు స్పందించి రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారు..ఒకరి గూర్చి ఒకరు పట్టించుకోని ఈ రోజుల్లో సమాజం గూర్చి ఆలోచించి ఇలా ఇతరులకు రక్తదానం చేయడం పట్ల పలువురు యువకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆ యువకులు మాట్లాడుతూ మేము రక్తదానం చేయడం గొప్ప విశేషమేమీ కాదు కానీ మమ్మల్ని చూసైనా ఇంకొంతమంది ఇతరులకు ఆపద సమయాల్లో ఆదుకోవాలని, రక్తదానం మాత్రమే కాకుండా ఆర్థిక సహాయం, లేదా మాట సాయం ఏదో ఒకటి చేసి ఇతరులకు ఉపయోగపడితే చాలు అని యువతకు సందేశం ఇచ్చారు.ఏది ఏమైనా స్వార్థపూరితమైన ఈ రోజుల్లో ఇతరుల గూర్చి ఆలోచించడం గొప్ప విషయం.

## మన వార్త నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన

**–రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి....**



**వేములవాడ జనవరి 23 ( మన వార్తా ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**మన వార్త దినపత్రిక నూతన సంవత్సర–2025 క్యాలెండర్ ను వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో కె వినోద్ రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మన వార్త పాత్రికేయులకు ఈవో వినోద్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన వార్త క్యాలెండర్ రూపకల్పన అభినందనీయం అని ప్రశంసించారు. పాత్రికేయులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తూ సమాజశ్రేయస్సుకు పాటు పడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ గట్టు శ్రావణ్ కుమార్, మన వార్త రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ దెబ్బట్టి ప్రవీణ్, మన వార్త రిపోర్టర్ జయారపు శ్రీధర్, మల్లేశం,ఉన్నారు.

## అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి ఏ ఏ ఎస్ జిల్లా ఇన్చార్జి బోడికల ప్రేమ్ దయాళ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 23 ( మన వార్త ప్రతినిధి )**ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న బడాబాబుల బవంతుల నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఆజాద్ అధికార్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్ బోడికల ప్రేమ్ దయాల్ కోరారు. విద్యానగర్ గ్రామపంచాయతీ సెక్రటరీని కలిసి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ దయాళ్ మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం, విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవంతుల నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెద, సామాన్య ప్రజలపై హైడ్రా పేరుతో చర్యలు తీసుకుంటున్నారు తప్ప.. బడా బాబులకు హైడ్రా వర్తించదా అని ప్రశ్నించారు. సంబంధిత నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకొని పక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరించారు.

## విమానాశ్రయం అధ్యయన బృందంతో ఎమ్మెల్యే కూనంనేని భేటీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 23 ( మన వార్త ప్రతినిధి )**రామవరం శివారుప్రాంతాన్ని విమానాశ్రయం ఏర్పాటుకు ఎంపిక చేయాలని విజ్ఞప్తి.పరిశ్రమలకు కేంద్రంగా, సమీప రాష్ట్రాలకు అందుబాటులో కొత్తగూడెం విమానాశ్రయం.భూసేకరణకు సంపూర్ణ సహకారం అందిస్తాం.ఎయిర్పోర్ట్ అథారిటీకి జిల్లా అధికార యంత్రంగం సాకారం అందించాలి.రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుపై ప్రేత్యేక ద్రుష్టి సారించాలి అనిఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలియజేశారు.

## జనహృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు–మోతె రాజిరెడ్డి




**వేములవాడ జనవరి 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఆంధ్రప్రదేశ్ ఐటీ విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ 42 వ పుట్టినరోజు సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ వేములవాడ నియోజకవర్గ అడాక్ కమిటీ సభ్యులు,టి,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు మోతె రాజిరెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతేజం సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్ళు అన్న తాత ఎన్టీ రామారావు నినాదాన్ని మనసారా నమ్ముతున్న యువనాయకులు నారా లోకేష్ ని నేటిని చక్కదిద్దుకుంటూ,రేపటికి ఆశయాన్ని కల్పించుకుంటూ నడిచినవాడే నడిపించేవాడే,నిలిచేవాడే అనే నాయకుడుగా పేరుపొందిన వారు నారా లోకేష్ ని అన్నారు.ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం ద్వారా ఎంతో మందికి సహాయం చేస్తూ,పార్టీ కార్యకర్తలకి ఇన్సూరెన్స్ పెడితే బాగుంటుంది అని మొదటగా కార్యకర్తలకి ప్రమాదభీమని తెలుగుదేశం పార్టీ తరుపున ప్రవేశ పెట్టిన గోప్ప వ్యక్తి నారా లోకేష్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో టి,ఎన్,ఎస్,ఎఫ్ నాయకులు శ్యాగ ప్రశాంత్ పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ జయంతి..



**హసన్ పర్తి జనవరి 23(మనవార్త ప్రతినిధి):** హసన్ పర్తి మండలం 1వ డివిజన్ లోని ముచ్చెర్ల లో స్వాతంత్ర సమర యోధుడు ఆజాద్ హిందు ఫౌజ్ స్థాపకుడు తొలి ఇండియన్ ఆర్మీ స్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ గారి 128వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన బీఆర్ ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించి, భారత యువతకు ఆదర్శంగా నిలిచిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని అన్నారు.ఈ కార్య క్రమం లో నాయకులు ,మల్లేశం , మొట్ల రాజ్ కుమార్ ,వెంకటేష్,రవి కిరణ్, గోపి , భిక్షపతి, రాము , మహేష్, రాజు, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టాలి గుండె థామస్ మాదిగ రేపు సిరిసిల్లకు మందకృష్ణ మాదిగ రాక



**వేములవాడ జనవరి 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించాలని వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయపల్లి ఎమ్మార్పీఎస్ వార్డు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ మాదిగ హాజరై వారు మాట్లాడుతూ హైదరాబాద్ లో జరిగే వేల గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శన విజయవంతం చేయడం కొరకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కె ఫంక్షన్ హాల్ లో సన్నాక సదస్సు 24వ తారీకున శుక్రవారం రోజున జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ హాజరవుతున్నా ఇట్టి సమావేశాన్ని విజయవంతం చేయడం కొరకు మాదిగ, మాదిగ ఉప కులాలు ప్రతి ఒక్కరు డప్పు తీసుకొని సమావేశంకు హాజరు కావాలినీ థామస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నేదురి జనార్ధన్ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల భాస్కర్ ఎడపల్లి రాజయ్య నేదురి శంకర్ హనుమయ్య శ్రీనివాస్ శేఖర్ దేవయ్య లక్ష్మణ్ రాకేష్ భూమయ్య ప్రశాంత్ మోహన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## హన్మాజీపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేతల చిత్రపటాలకు పాలాభిషేకం



**వేములవాడ జనవరి 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ రూరల్ మండలం హన్మజీపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరా ఆత్మీయ భరోసా పథకాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే పథకాలని ఈ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరి కూడా ఇందిరమ్మ ఇల్లు గాని, రేషన్ కార్డులు గాని ఇవ్వని ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని వారన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం 13 నెలల్లో ప్రతి పేదవాడికి అందవలసినటువంటి రేషన్ కార్డులు గాని, ఇందిరమ్మ ఇల్లు గాని అందాలని గొప్ప నిర్ణయం తీసుకోవడం జరిగిందని వారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు అందే విధంగా స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవ తీసుకొని అందరికీ అందే విధంగా చేస్తారని వారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రతి పథకం పేదవాడికి అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని వారన్నారు. ఈ ప్రభుత్వం మీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కోరుకున్న ప్రభుత్వం ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి ప్రతి ఒక్కరిని గెలిపించవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్, రూరల్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆదిల్, స్థానిక మాజీ ఎంపీటీసీ శ్యామల గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తీగల ఎల్లయ్య, ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిలక ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మ్యాక స్రవంతి హరినందన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ ఎడవెల్లి అనిల్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొత్తూరి నరేష్, కాంగ్రెస్ పార్టీ స్థానిక నేతలు శారద, పసుల లక్ష్మీరాజ్యం, అవునూరి కిరణ్, మూర్గం అనిల్, కార్తీక్, కొమ్ము వేణు, శేరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు



**–సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కీ బాలరాజు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 23 ( మన వార్త ప్రతినిధి )**అధికారులు సర్వే చేసి గుర్తించిన వారు కూడా అర్హుల జాబితాలో లేరుమళ్ళీ దరఖాస్తు చేసుకొండంటూ మోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న గ్రామసభలు లబ్ధిదారులు ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు ఆరోపించారు ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న ఇల్లు రేషన్ కార్డులు లేని ప్రజలు తమకు రేషన్ కార్డు ఇల్లు ఇళ్ల స్థలాలు లేవని స్పష్టంగా పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం నిర్వహించిన సామాజిక ఆర్థిక సర్వేలో కూడా ఇల్లు ఇళ్ల స్థలాలు లేని వారు మరియు రేషన్ కార్డులు లేని వారిని గుర్తించి వారి ఇళ్ళ ముందు ఫోటోలు కూడా తీశారని దీని వలన ప్రజలు తమకు ఇల్లు రేషన్ కార్డులు మంజూరయ్యాయని సంతోషం వ్యక్తం చేశారని కానీ వార్డు సభలలో పూర్తిస్థాయి అర్హులుగా ఉన్న వారి పేర్లు కూడా రాలేదని దీని వలన ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఆయన ఆరోపించారు. అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి అర్హులు ఎవరో గుర్తించి లిస్టు తయారు చేసినప్పటికీ అర్హుల జాబితాలో పేరు లేని వారిని మరల దరఖాస్తు చేసుకోండి అంటూ మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వార్డు సభలలో ప్రజల వద్ద నుండి కొత్తగా తీసుకుంటున్న దరఖాస్తులకు ఎలాంటి ఆధారం లేదని కనీసం రసీదు కూడా ఇవ్వడం లేదని ఇది ప్రజలకు జవాబుదారితనం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు.ఇదే సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే దరఖాస్తు చేసుకున్న ప్రజలకు స్టాంపు వేసి రసీదు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు కానీ అధికారులు ఎక్కడ కూడా ప్రజలకు రసీదులు ఇచ్చిన దాఖలాలు లేవని ఆయన ఆరోపించారు. ఇలా తూతూ మంత్రంగా వార్డు సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప అర్హులకు న్యాయం జరిగే విధంగా సభలు ఉ ండట్లేదని ఆయన ఆరోపించారు. రాబోయే పంచాయతీ ఎన్నికల జిమ్మిక్కు లాగానే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుంది తప్ప ప్రజలకు లబ్ధి చేకూరేలా ప్రణాళిక బద్ధంగా లబ్ధిదారులు ఎంపిక లేదని ఆయన ఆరోపించారు. అర్హులకు అన్యాయం జరిగితే ప్రజలను కలుపుకొని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# చందుర్తి నూతన ప్రెస్ క్లబ్ కమిటీ నియామకం....




**చందుర్తి మండలం.జనవరి 23.( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికలను గురువారం నిర్వహించడం జరిగింది . ఈ నూతన ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా గొట్టే మనోహర్, ఎండీ అజీమ్ ల సమక్షంలో లింగాల లింగయ్య సూర్య రిపోర్టర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి ఉపాధ్యక్షుడిగా ఏనుగుల కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా రాజూరి విష్ణు కుమార్, సంయుక్త కార్యదర్శు లుగా బొట్లవర్ శ్రీనివాస్, కోశాధికారిగా లింగాల తిరుమల్, ప్రచార కార్యదర్శి మేడిశెట్టి మధు, కార్యవర్గ సభ్యులు, మ్యాకల కొమురయ్య,మర్రి నిశాంత్, యాకూబ్,కొడగంటి గంగాధర్,రాజూరి సద్గుణ చారి, వంకాయల కార్తీక్, రాజూరి రఘురాం, మొయినుద్దీన్, కృష్ణ లను ఎన్నుకోవడం జరిగింది, నూతన కమిటీని పలువురు నాయకులు శాలువాతో సన్మానించరు.

# మొలంగూర్ లో ఎమ్మెల్యే పరామర్శ



**శంకరపట్నం:జనవరి 23(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఇటీవల మరణించిన గూళ్ళ వెంకటరాజం కుటుంబ సభ్యులను గురువారం మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట టీపీసీసీ సభ్యులు మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు నేరెళ్ల సంతోష్,అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండి షారుఖ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆడేపు అజయ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కల్లూరి సంతోష్,ప్రధాన కార్యదర్శి అన్నాడి తిరుపతిరెడ్డి,నాయకులు పెంట సాంబయ్య,రాయిని రమేష్,గాజుల మహేష్,నూనె కనకరాజం,గూళ్ళ పాపయ్య,పాలేపు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతజీ సుభాష్ చంద్రబోస్ జయంతి...




**చందుర్తి మండలం. జనవరి 23.( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**చందుర్తి మండలం లోని మరిగడ్డ బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో బొంబోతుల ప్రశాంత్, రాంరెడ్డి వెంకట్ రెడ్డి లు స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య చరిత్రలో సుభాష్ చంద్రబోస్ కృషి మరువలేనిదని, మన దేశానికి అజాద్ హిందూఫౌస్ అనే సైనిక దలాన్ని ఏర్పాటుచేసి బ్రిటీషర్ల గుండెల్లో భయాన్ని నింపిన వీరుడు చంద్రబోస్ అని, నేటి తరానికి అయన జీవిత విశేషాలను చెప్పాల్సిన భాద్యత మనందరిదీ అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా కౌన్సిల్ సభ్యులు పొంచెట్టి రాకేష్, నాయకులు చింతకుంట గంగాధర్,పుప్పాల మోహన్ రెడ్డి, అయోధ్య పర్శరాములు, చింతకుంట సాగర్,బోడిగే శంకరయ్య (ఎల్ ఐ సి)దారం రాజశేఖర్ రెడ్డి, మారుపాక సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవా లలో కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థులు




**వేములవాడ జనవరి 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** స్టార్ త్రినేత్రం, వేములవాడ: జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా తిప్పాపూర్ బస్టాండులోఅవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు అలాగే కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థులు ర్యాలీలో పాల్గొనడం జరిగింది విద్యార్థులు రోడ్డు భద్రత గురించి వివిధ ప్లకార్ట్స్ పట్టుకొని రోడ్డు భద్రత నియమాల గురించి అందరికీ అవగాహన కల్పించారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఏఎస్పి శేషాద్రి రెడ్డి, టౌన్ సి ఏ వీరప్రసాద్, వేములవాడ డిపో మేనేజర్, ఆర్టీసీ కార్మికులు, ఆటో యూనియన్ సభ్యులు ఈ ర్యాలీలలోపాల్గొన్నారు ఈ ర్యాలీ తిప్పాపూర్ బస్టాండ్ నుండి కోరుట్ల బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు వివిధ నాయకులు కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థుల ను ప్రశంసించారు.

## నేతాజీ కి ఘన నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్



**వేములవాడ జనవరి 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన నివాళులు అర్పించారు. వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు. నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, ఇప్పపుల అజయ్,వంగళ శ్రీనివాస్, సాగరం వెంకట స్వామి, గూడూరి మధు, కూరగాయల కొమురయ్య,కొక్కుల బాలకృష్ణ, తోట రాజు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ కిషన్ రెడ్డి మరియు బండి సంజయ్ కు చిత్రపటానికి పాలాభిషేకం



**ఇల్లంతకుంట జనవరి: 23 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** ఇల్లంతకుంట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు భూమల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో భారత ప్రధాని నరేంద్ర మోడీ,కిషన్ రెడ్డి,కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని 26 గ్రామాలకు కేంద్ర హెూంశాఖ సహాయ మాత్యులు బండి సంజయ్ కుమార్ వారి చొరవతో ఒక కోటి 30 లక్షల రూపాయలు ఈజీఎస్ స్కీం కింద సిసి రోడ్ మరియు సిసి డ్రైనేజ్ నిమిత్తం విడుదల అయ్యాయి. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడు ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉందని ఒక ప్రకటనలో తెలియజేశారు. మోడీ గారి నాయకత్వంలో గ్రామ పట్టణ అభివృద్ధి సంతృప్తికరంగా సాగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయ గౌడ్ రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం,జిల్లా నాయకులు మామిడి హరీష్,మాజీ అధ్యక్షులు నాగసముద్రల సంతోష్,నాయకులు గజగోని శంకర్,యాద సంపత్,భూత్ అధ్యక్షులు తుమ్మనపల్లి కమలాకర్ రావు,చక్రాల కార్తీక్,సిరవేణి అంజయ్య,మారవేణి రాజు,పయ్యావుల బాలయ్య,అంబటి ప్రసాద్,గడ్డం కొండల్ రెడ్డి,ఎగుర్ల బీరయ్య,గొౖరె అఖిల్,విలాసాగర్,ముఖేష్,పండుగ చానక్య,దయ్యాల రాజు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు చేపట్టిన పోలీసులు..



**-ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్..**

**ఇల్లంతకుంట జనవరి 23 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** ఇల్లంతకుంట నుండి గొల్లపల్లి వెంకట్రావు పల్లె సిద్దిపేట వెళ్ళే రహదారిలో ఉన్న గుంతలమయంగా ఉండడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజల సౌకర్యం ప్రజల భద్రత దృష్ట్యా ప్రమాదాలు జరగకుండా ఇబ్బందులు పడుతున్న ప్రయాణికుల కోసం గుంతలను రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం రోజున ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో రహదారిపై పోలీస్ సిబ్బంది దగ్గర ఉండి గుంతలను పూడ్చి వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వెంకట్రావు పల్లె గొల్లపల్లి ప్రజలు ఇల్లంతకుంట మండలానికి రావడానికి రహదారిపై ప్రతినిత్యం వందలాది వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ప్రమాదాలు జరగాయని గ్రహించి రోడ్డు భద్రత వారోత్సవాల్లో పోలీసు సిబ్బందితో వచ్చి స్వయంగా దగ్గరుండి రహదారిపై ఉన్న గుంతలను మట్టి సహాయంతో ట్రాక్టర్ తోటి గుంతలను పూడ్చి వేపించామని తెలిపారు. ప్రయాణికులు ప్రజలు గొల్లపల్లి గ్రామానికి చెందిన పత్రి అంజయ్య. ఎద్దు రామస్వామి,దాసరి ఎల్లయ్య. పున్ని శంకరయ్య. తో పాటు ఆటో డ్రైవర్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గొల్లపల్లి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రుసుం పల్లి గ్రామానికి బస్సు ప్రారంభం

**గండీడ్ . జనవరి. 23. మన వార్త ప్రతినిధి:** రుసుంపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు పై చదువులు చదువుకోవడానికి, గ్రామస్తులు వేరే ప్రాంతానికి వెళ్లాలి అంటే బస్సులు లేక ఆటోలను ఆశ్రయించి ఎన్నోసార్లు ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయి. రుసుం పల్లి గ్రామానికి బస్సు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యే డాక్టర్ టీ. రామ్మోహన్ రెడ్డి ని కోరడంతో పరిగి డిపో నుండి రుసుంపల్లి మీదుగా మహబూబ్ నగర్ వరకు బస్సును ఏర్పాటు చేసిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రుసుంపల్లి గ్రామ ప్రజలు అన్నారు. ఈ సందర్భంగా గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ అడిగిన వెంబడే రుసుంపల్లి గ్రామానికి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి బస్సు సౌకర్యం కల్పించడం అభినందనీయమని అన్నారు. గ్రామ ప్రజలు బస్సు సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,భీమయ్య,వడ్డే మొగులయ్య,కోస్గి మొగులయ్య,యాదయ్య, సాకలి నర్సింలు,రవి,మధరయ్య,బల్ల నర్సింలు,గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాబితాల్లోపేర్లు లేని వారు ఎలాంటి ఆందోళన చెందవద్దు వారి నుండి మళ్లీ దరఖాస్తుల స్వీకరణ



**-ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి కోసం పరిశ్రమలు ఏర్పాటు...**

**-పదేళ్లుగా రేషన్ కార్డులు,ఇండ్లు ఇవ్వని వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి...**

**వేములవాడ జనవరి 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో గురువారం జరిగిన ప్రజా పాలన గ్రామసభకు ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రజాపాలన గ్రామసభల్లో చదివిన జాబితాల్లో వివిధ పథకాల కింద పేర్లు రాని అర్హులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తులపై తక్షణమే విచారణ జరిపి వారిని ఎంపిక చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్ స్పష్టం చేశారు. దరఖాస్తుదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. గతంలో లాగ నాలుగు గోడల మధ్య లబ్ధిదారుల ఎంపిక చేయడం లేదని ప్రజా మధ్య వారి సమక్షంలో లబ్ధిదారులకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.. గత పది సంవత్సరాలుగా ప్రజలు కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూసిన బీఆర్ఎస్ సర్కార్ ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించిన పాపాన పోలేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దశల వారిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తు ముందుకు పోతున్నామన్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేలు వారి ఖాతాల్లో జమ, పంటలకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పెంపు వంటి సంక్షేమ పథకాలను ఈనెల 26 నుండి అందించడం జరుగుతుందని చెప్పారు. పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. గతంలో ఎమ్మెల్యే కోటా కింద ,మంత్రుల కోటా కింద ఇండ్లు ఇచ్చారని కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 3500 ఇండ్లు ప్రజా కోటా కింద పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.. ఏ సమస్యలు ఉన్నా వాటికి పరిష్కారం చేస్తూ ముందుకు పోతున్నామన్నారు. ముంపు గ్రామాల్లో 3600 పై చిలుకు ఉన్నా దరఖాస్తులను ప్రభుత్వం పరిశీలిస్తుందని వాటిని త్వరలోనే శాశ్వత పరిష్కారం అవుతుందని చెప్పారు.. నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినా తర్వాత సన్నం బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు.. ఇప్పటికే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అడ తల్లులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల పెంపు,200 యూనిట్ల విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు. ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పించడానికి మంత్రివర్యులు శ్రీధర్ బాబు తో ఇప్పటికే మాట్లాడటం జరిగిందని పేర్కొన్నారు.

## మహనీయుల జీవితాలు మనకు వ్యక్తిత్వ వికాస పాఠాలు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**రాజన్న సిరిసిల్ల, జనవరి- 23: ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్గీయ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా అధికారులు లతో కలిసి పాల్గొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని, ఆయన జయంతి వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. 1897 సంవత్సరం జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించారని, దేశ స్వాతంత్ర్యం కోసం అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని, ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి పోరాడారని, ఆ సంస్థే నేడు ఇండియన్ నేషనల్ ఆర్మీ గా ఉందని అన్నారు. మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యంశాల నుంచి మనం వ్యక్తిత్వ వికాస పాఠాలు అనేకం నేర్చుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి, కలెక్టర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కేంద్రం వారి ఆధ్వర్యంలో ఘనంగా జయంతి ఉత్సవాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 23 ( మన వార్తా ప్రతినిధి )** కొత్తగూడెంలో స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందుగల నేతాజీ సుభాష్ చంద్ర బోస్ విగ్రహం దగ్గర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి కాలరీస్ సివిల్ జనరల్ మేనేజర్ సూర్యనారాయణ పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి సుభాష్ చంద్రబోస్ జీవిత విశేషాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మరొక ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కె.వి. రంగా కిరణ్ పాల్గొని వారు కూడా సందేశం అందించి విచ్చేసిన ముఖ్యఅతిథి జిఎం సూర్యనారాయణ ని సన్మానించారు. మరియు ఈ కార్యక్రమంలో పాండురంగాచార్యులు,పి రాజేశ్వరరావు,గుమలాపురం సత్యనారాయణ,లట్టి జగన్మోహన్, నరేందర్, విట్టల్, సుదర్శన్, రామానుజులు, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నార్లాపూర్ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమం




**జనవరి 23బీ హన్మకొండ జిల్లాబీ నడికుడ మండలం (మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)** హన్మకొండ జిల్లా నడికుడ మండలం నార్లాపూర్ గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించినారు. ప్రజా పాలనలో నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇళు ్ల పథకం, న్యూ రేషన్ కార్డు ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారుల లిస్ట్ చదివి వినిపించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మౌనిక, %రాజు% రామకృష్ణ,ఎంఆర్ఓ నాగరాజు, స్పెషల్ ఆఫీసర్ శ్రీ రామ్, మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒకరికి ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని వివరించారు. విడతల వారీగా ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి అందించడం జరుగుతుందన్నారు. ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని కోరారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వివరించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా గ్రామంలో భూమిలేని వారందరికీ అందే విధంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మాట్లాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు, గ్రామ నాయకులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్,వివిధ పార్టీల నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 100 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా విద్యార్థులను తయారు చేయాలి



**-ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు జూమ్ శిక్షణ కార్యక్రమం ద్వారా సూచించిన కలెక్టర్..**

**-యాదాద్రి భువనగిరి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి** మార్చి 2025 లో జరగబోవు పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను నూరు శాతం ఉ త్తీర్ణత సాధించే దిశగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రభుత్వ , స్థానిక సంస్థల , ఆదర్శ పాఠశాలల , కేజీబీవీలు , సంక్షేమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జూమ్ శిక్షణ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగింది. పదవ తరగతి ఫలితాలలో యాదాద్రి భువనగిరి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని తెలియజేశారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించి ముఖ్యంగా సి గ్రేడ్ విద్యార్థులను పరీక్షలో ఉత్తీర్ణలయ్యే విధంగా ఉపాధ్యాయులచే తర్ఫీదు ఇవ్వాలని సూచన చేశారు. విద్యార్థులకు పంపిణీ చేయబడిన అభ్యాస దీపికల ద్వారా ప్రాక్టీస్ చేయించాలని , తరచూ స్లిప్ టెస్ట్ లు పెట్టి వారిలో పరీక్షల పట్ల భయం తొలగించాలని సూచించారు. ఉదయం మరియు సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహించి విద్యార్థులకు వచ్చే సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ , సహాయ సంచాలకులు ఎన్ ప్రశాంత్ రెడ్డి , జిల్లా కామన్ పరీక్షల సెక్రటరీ పాండు నాయక్ , అకడమిక్ మానిటరింగ్ అధికారి జే శ్రీనివాసులు , ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్ , కమ్యూనిటీ మొబైల్జింగ్ కోఆర్డినేటర్ లింగారెడ్డి , వివిధ మండలాల విద్యాధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్



**-సురభి ద్వివేది, సయ్యద్ ఖలీద్, జక్కిడి శివచరణ్ రెడ్డి లకు సన్మానం..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 23 ( మన వార్త ప్రతినిధి )**

కొత్తగూడెం ( ) తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి అధ్యక్షతన బుధవారం ఇందిరా భవన్ గాంధీ భవన్ జరిగిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిధులుగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ లు సురభి ద్వివేది, సయ్యద్ ఖలీద్ లు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన జిల్లా అధ్యక్షులను వారికి జక్కిడి శివచరణ్ రెడ్డి పరిచయం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ మాట్లాడుతు తన గెలుపులో సంహరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షపదవిని హోదాగా కాకుండా ఒక భాద్యతగా భావించి రాబోయే రోజుల్లో యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ భలోపేతానికి కృషి చేస్తానని, అదేవిధంగా రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో, ఇతర ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కీలక భూమిక పోషించేలా చూస్తానని, యంగ్ ఇండియా కె బోల్ సీజన్ -5 లో ఎక్కువ మంది యువత తమ స్వరాన్ని వినిపించేలా చేస్తానన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ లు సురభి ద్వివేది మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచిన చీకటి కార్తీక్ ను, ఆయన బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ లు సురభి ద్వివేది, సయ్యద్ ఖలీద్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి లకు భద్రాద్రి రామయ్య సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపిన శాలువాలతో సన్మానించి సీతారాముల ఫోటో, ప్రసాదం అందించారు.

## గ్రామ సభలో పాల్గొన్న మాజీ సర్పంచ్ మహేందర్



**గజ్వేల్ జనవరి 23(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ లో పాల్గొన్న గ్రామ తాజా మాజీ సర్పంచ్ మహేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పక్షపాత ధోరణి లేకుండా అందరికీ సమన్యాయం చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, కోరారు అనంతరం ప్రోటోకాల్ ప్రకారం ప్రజా పాలన గ్రామసభ ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే కెసిఆర్ చిత్రం లేకపోవడం బాధాకరమని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో శ్రవణ్ కు వినతిపత్రం అందజేశారు

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పరాక్రమ్ దివస్



**గజ్వేల్ జనవరి 23(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

నెహ్రూ యువకేంద్ర సహకారంతో సేవా స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో కే జి బి వి హై స్కూల్ గజ్వేల్ లో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పరాక్రమ్ దివస్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సేవా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు జాతీయ యువజన అవార్డు గ్రహీత సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్ తో కలిసి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ యొక్క ధైర్యం, సంకల్పం మరియు దేశభక్తి యొక్క వారసత్వాన్ని గౌరవిస్తుందని ప్రతి సంవత్సరం జనవరి 23న జరుపుకుంటారని, ఇది భారత జాతీయ సైన్యానికి అతని నాయకత్వం మరియు చర్యకు అతని స్ఫూర్తిదాయకమైన పిలుపుపై దృష్టి సారించి భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో అతని పాత్రను ఉన్నతిని చేస్తుందని. భవిష్యత్ తరాలకు ఆయన విలువలను పాటించేలా ఈ రోజు స్ఫూర్తినిస్తుందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ క్రీడలలో జాతీయ స్థాయి లో ఆడిన క్రీడాకారులకు ఉపన్యాస వ్యాసరచన పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అనురాధ ఉపాధ్యాయులు సంస్థ ప్రతినిధులు నాగరాజు గౌడ్, బాలకృష్ణ, కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా వాసుదేవ్



**గజ్వేల్ జనవరి 23(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సందర్భంగా దేవసాని వాసుదేవ్ ను సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో గురువారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ,పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు రాజారాం, పద్మశాలి మాజీ అధ్యక్షులు గాడి పల్లి శ్రీనివాస్, తలకొక్కుల దుర్గ ప్రసాద్, స్వర్గం రాజేశం, బోల్లిబత్తుల దేవదాస్, తుమ్మ శ్రీనివాస్, గాడి పల్లి విజయ్ కుమార్, సూరం లింగం, వలందాసు సత్యనారాయణ,గాడి పల్లి బలరాం, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్ , గుండు మల్లేశం, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు , సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 23( మన వార్త ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం ,సుజాత నగర్ మండలం1)రాఘవాపురం గ్రామం నందు మూకర.కృష్ణ ఉషారాణి దంపతుల కుమారులు -ఉత్పల్ అర్జున్,జైవిక్రమ్ పంచె కట్టు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించడంజరిగింది2)శీతంపేటగ్రామంనందుమందా.రాజు-ప్రశాంతి దంపతుల కుమార్తె రక్షిత పుష్పాలంకరణ మరియు కుమారుడు రక్షణ్ పంచెకట్టు వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు నాగాసీతారాములు , సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మరియు కాంగ్రెస్ పార్టీ , సిపిఐ పార్టీ నాయకులు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**-ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి..**

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం రోజు చౌటుప్పల్ మున్సిపాలిటీలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. డాక్టర్స్ సిబ్బంది యొక్క అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి , ఎంతమంది సిబ్బంది విధులకు హాజరయ్యారని , ఎంత మంది సిబ్బంది ఆబ్సెంట్ అయ్యారని ఆరా తీశారు. విధులకు గైర్హాజరు అయినా వైద్యులకు మరియు సిబ్బందికి షోకాజ్ నోటీసు లు జారీ చేయడం జరిగింది. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. హాస్పిటల్ కి వచ్చిన పేషంట్లతో మాట్లాడి , వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు. హాస్పిటల్ లో ఉన్న ల్యాబ్ ను పరిశీలించారు. ఓ.పి రిజిస్టర్ ను పరిశీలించి , ప్రతి రోజు ఎంతమంది పేషెంట్లు ఆస్పత్రికి వస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫార్మాసిస్ట్ ను మందుల స్టాక్ గురించి అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూడాలని , అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు. హాస్పటల్ కు వచ్చిన పేషెంట్లను టెస్టుల కోసం ప్రైవేట్ ల్యాబ్ లకు పంపిస్తే చర్యలు తప్పవన్నారు. లేబర్ రూమ్ ను పరిశీలించారు. ప్రైవేట్ ఆసుపత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని ఆరా తీశారు. ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. హాస్పటల్ ఆసుపత్రిలో వైద్యులు , సిబ్బంది సమయపాలన పాటించాలని , లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రిలో ఉన్న వార్డులను కలెక్టర్ పరిశీలించారు. హాస్పటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలని ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. నేచురోపతి విధులకు హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ నిర్మాణంలో ఉన్న కొత్త హాస్పటల్ భవనం పనులను పరిశీలించారు. నూతన భవనం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను, అధికారులను ఇబ్బందులు కలిగించేసే వ్యక్తిని ప్రజలు వ్యతిరేకించాలీ




**జమ్మికుంట, జనవరి 23( మన వార్త ప్రతినిధి):**

పైసలు ఇచ్చినా కేసు నమోదు ఎలా చేసావని ఓ వ్యక్తి ఫోన్ లో జమ్మికుంట సిఐ తో వాగ్వాదానికి దిగిన ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఈ అడియోతో ప్రజలు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.సిఐ పై వస్తున్న ఆడియో గురించి సీఐ వరంగంటి రవి ని వివరణ కోరగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో నివాసముంటున్న షేక్ సాబీర్ అలీ అనే వ్యక్తి అధికారులను,ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఆడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నాడని చెప్పారు. ఒక బ్లాక్ మెయిలర్ గా కొనసాగుతున్నాడని అన్నారు. సామాజిక కార్యకర్తనంటూ, హెచ్ఆర్సీలో పనిచేస్తున్నానంటూ ప్రచారం చేసుకుంటూ తిరుగుతున్నాడు. ప్రజలను, ప్రజలతో సంబంధాలున్న నాయకులను, అధికారుల ను, సిబ్బందిని, తదితరులను బెదిరింపులకు గురిచేస్తూన్నాడు. పంచాయతీలు చేస్తూ జీవితం గడుపుతున్నారు. గతంలో అతనిపై పలు కేసులు నమోదయ్యాయి. అతనిపై ఇప్పటివరకు ఒక్క జమ్మికుంట పోలీస్ స్టేషన్లోనే నమోదైన కేసులు ఇలా ఉన్నాయన్నారు. 2023 లో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గా కే సమ్మయ్య పనిచేస్తున్న సమయంలో అతడిని పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేశాడు. అంతేకాకుండా రూ. 15000 ఇవ్వాలని బ్లాక్మెయిల్ చేశాడు. దీన్ని భరించలేని కమిషనర్ సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. 2023 లో పట్టణంలోని సురక్ష హాస్పిటల్ లో ఒక వ్యక్తి మృతి చెందగా,ఆసుపత్రికి వెళ్లి గొడవ చేసాడు. హాస్పిటల్ నిర్వాహకుడు, డాక్టర్ తిరుపతి ని ఒక లక్ష డిమాండ్ చేశాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. 2020 లో జమ్మికుంట స్టేషన్లో పనిచేస్తున్న మేకల ఐలయ్య ను దూషించడం,విధులకు ఆటంకం కలిగించాడు. దీంతో ఐలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసీ బైండ్ ఓవర్ చేసినట్లు తెలిపారు. ఈనెల 22 గురువారం సిఐని ఏకవచనంతో సంబోధిస్తూ ఇష్టానుసారంగా మాట్లాడి, ఎస్ ఆర్ కే డైరీ కృష్ణారావు కేసు విషయంలో మూడు లక్షలు బాత్రూంలో పెట్టాను అంటూ వాయిస్ రికార్డులను వాట్సాప్ లో పోస్టులు చేశాడు. ఒక పోలీసు అధికారిని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో మండలంలో నాగంపేట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి క్లినికల్ ట్రైలర్స్ లో మృతి చెందగా,ఆ విషయంలో ఇతను బాధితులను రెచ్చగొట్టడం చేశాడు. అంతేకాకుండా పలువురిపై బ్లాక్ మెయిల్ కు పాల్పడ్డాడనీ ఆరోపణ లు ఉన్నాయన్నారు. సామాజిక కార్యకర్త, హెచ్ఆర్సి ముసుగులో షేక్ సాబీర్ ఆలీ చేస్తున్న బెదిరింపులు, ఆగడాలపై బాధితులు బయటకు రావాలి. ఫిర్యాదులు చేసేందుకు ముందుకు రావాలి. ప్రజలను, అధికారులకు ఇబ్బందులు కలిగించేసే వ్యక్తిని ప్రజలు వ్యతిరేకించాలని కోరారు.

## మన వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన గురుజి డాక్టర్ శ్రీ దేవదాస్ స్వామి



**వేములవాడ జనవరి 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో మన వార్త దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్న గురువారం రోజున గురూజీ డాక్టర్ శ్రీ శ్రీ శ్రీ దేవదాస్ స్వామి చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. మన వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన అనంతరం గురూజీ డాక్టర్ శ్రీ దేవదాస్ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వెలువడే ప్రతి విషయాలను ప్రజలకు చేరవేస్తూ నిత్యం ప్రజల కోసం నిరంతరం ప్రజాసేవలో ప్రజల పక్షానఉండే వారే జర్నలిస్ట్ లు అని అన్నారు. మనవార్త యజమాన్యానికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. మన వార్త దినపత్రికను భక్తులతో ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దెబ్బేటి ప్రవీణ్, మన వార్త రిపోర్టర్లు శ్రీధర్, సంతోష్, హరీష్, రామకృష్ణ గౌడ్, బొడ్డు రాములు, యాదగిరి, మరియు భక్తులు పాల్గొన్నారు.

## కోటి అయిదు లక్షల వ్యయంతో బాక్స్ డ్రైన్ పనులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..



**మల్కాజ్గిరి జిల్లా జనవరి 23 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని విష్ణుపురి ఎక్స్ టెన్షన్ లో అధికారులతో కలసి పర్యటించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చొరవతో విష్ణుపురి ఎక్స్ టెన్షన్లో ఒక్క కోటి అయిదు లక్షల వ్యయంతో బాక్స్ డ్రైన్ త్వరలోనే ఏర్పాటు కానున్న సందర్భంగా అధికారులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా నియోజకవర్గ పరిధిలోని జరగవలసిన అభివృద్ధి పనులను మంజూరు చేయించాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామని, దాని ఫలితంగానే ఇప్పుడు కోటి అయిదు లక్షల బాక్స్ డ్రైన్ పనులు జరుతున్నాయని, ఇక పై అన్ని పనులను ప్రారంభించుకునే విధంగా ప్రణాళికతో ముందుకు సాగుతామని, ప్రభుత్వంలో నిధుల కొరతతో పనుల్లో జాప్యం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఈ.ఈ. మహేష్.మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్, వాసగోని శ్రీనివాస్ గౌడ్, మురుగెశ్,సతీష్,రాములు, రవీందర్, వేణు యాదవ్, శ్రీకాంత్, సురేష్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్,నాగరాజు, వి.వీ.ఎస్.ఎన్ శర్మ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**జనవరి 23 కల్వకుర్తి మన వార్త ప్రతినిధి**

తలకొండపల్లి కేంద్రంలో స్వాతంత్ర్య సమర యోధులు ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు భారత ప్రజల స్ఫూర్తి కెరటం శ్రీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వారి దేశ సేవను,ధైర్య సాహసాలను స్మరించుకుంటూ తలకొండపల్లి మండల కేంద్రంలో ఘన నివాళు లు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి.రాష్ట్ర కిసాన్ సెల్ కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి ఏఎంసి డైరెక్టర్ అంజయ్య గుప్తా అమంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు తాలూకా సోషల్ మీడియా ఇన్చార్జ్ అజీమ్ డీసీసీ కార్యాదర్శి రవీందర్ యాదవ్ ఆంజనేయులు మల్లేష్ యాదగిరి గణేష్ దేశనాయక్ యూత్ కాంగ్రెస్ నాయకులు శీను సురేష్ రాముయాదయ్య రామ స్వామి యాదయ్య చందు చెన్నయ్య మరియు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఆటో నడిపిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...



**వేములవాడ జనవరి 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ వద్ద తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారి అద్వర్యలో నిర్వహిస్తున్న జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు 2025లో భాగంగా నిర్వహిస్తున్న సడక్ సురక్ష అభియాన్ జాగ్రత్త కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , ఏ ఎస్పీ శేషాద్రిని రెడ్డి. ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన ఏఎస్పి శేషాద్రి రెడ్డి తిప్పాపూర్ బస్టాండ్ నుండి రాజన్న ఆలయం వరకు స్వయంగా ఆటో నడిపిన ప్రభుత్వ విప్. అనంతరం కోరుట్ల బస్టాండ్ వద్ద మానవహారంలో పాల్గొని రోడ్డు భద్రత ప్రమాణం చేశారు. ప్రభుత్వ విప్ కామెంట్స్ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. ప్రతీ ఒక్కరు రోడ్డు ఎక్కిన నుండి ఇంటికి వచ్చే వరకు క్షేమంగా వచ్చేలా జాగ్రత్తగా వాహనాలు నడపాలి. డ్రైవర్ స్థానంలో కూర్చున్న వారు కొన్ని నియమాలను పాటిస్తూ ఇంట్లో తమ తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారని గమనిస్తూ ముందుకు పోవాలి. రవాణా శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం. ఇలాంటి కార్యక్రమంలో నిర్వహించడం వలన కొంత మందిలో అయిన మార్పు వస్తుంది .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా మార్చడానికి కృషి చేస్తున్నారు. వాహనదారులు రోడ్డు భద్రత తో పాటు ఆరోగ్య భద్రతా కూడా ఉండేలా చూసుకోవాలి. ఆటో యూనియన్ వాళ్లకి ఏ సమస్య వచ్చినా అండగా ఉంటా. ఇల్లు లేని ఆటో కార్మికులకు ఇందిరమ్మ మంజూరు పాఠశాలల్లో విద్యార్థులను ఇలాంటి అవగాహన సదస్సుల్లో భాగస్వామ్యం చేయడం వల్ల విద్యార్థులు తమ తమ తల్లిదండ్రులకు ఒక అవగాహన కల్పిస్తారూ. పోలీసు వారు ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, ఆటో యూనియన్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, డిటివో లక్ష్మణ్ ,ఎంవిఐ వంశీధర్, డిపో మేనేజర్ , సీఐ విరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు, కౌన్సిలర్ లు ఆటో యూనియన్ నాయకులు తదితరులు ఉన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారఖ్ లబ్దిదారుల కు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్



**కంటోన్మెంట్ జనవరి 23 మన వార్త ప్రతినిధి అంతోని :** కంటోన్మెంట్ నియోజకవర్గం మారేడ్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంల పరిధిలోని కళ్యాణలక్ష్మి ,షాదీ ముబారఖ్ లబ్ది దారులు 17 మందికి ఎమ్మెల్యే శ్రీగణేష్ తహసీల్దార్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని, ముఖ్యంగా ప్రస్తుతం రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల కోసం సర్వే జరుగుతుందని అన్నారు. అయితే ఈ సర్వే విషయంలో ప్రజలు అవగాహన లేక ఆందోళన చెందుతున్నారని, ప్రస్తుతం జరుగుతున్న సర్వే ప్రజాపాలనలో,ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారు అర్హులేనా కాదా అని నిర్ధారించటం కోసం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. కంటోన్మెంట్ ప్రాంతంలో కంటోన్మెంట్ జాయింట్ సిఇవో పల్లవి పర్యవేక్షణలో సర్వే జరుగుతుందని,ఇప్పటికి కేవలం 25 శాతం మాత్రమే సర్వే పూర్తయిదని, ఇంకా 75 శాతం సర్వే జరగాల్సి ఉందని ఇందుకోసం ఇంకా 10 నుంచి 15 రోజుల సమయం పడుతుందని.. ఎమ్మెల్యే వివరించారు. ఈ సర్వే పూర్తయిన తరువాత అర్హులైన వారినీ లబ్ది దారులుగా ప్రకటిస్తారని ఎమ్మెల్యే చెప్పారు. ఇప్పుడు లిస్ట్ లో పేరు లేని వాళ్లు, దరఖాస్తు చేసుకోని వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, డబల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు నిరంతర ప్రక్రియ అని, ఇప్పుడు లిస్ట్ లో పేరు లేని వారికి తరువాతైన పథకం అందుతుందని, అర్హులైన ప్రతి పేదకుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడటం తన బాధ్యత అని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ తో పాటు తహసీల్దార్ భీమయ్య గౌడ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారఖ్ లబ్ది దారులు పాల్గొన్నారు.

## సుదనపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమం



**హసన్ పర్తి జనవరి 23(మనవార్త ప్రతినిధి):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం సుదనపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించినారు. ఈ కార్యక్రమం లో ప్రజా పాలనలో నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇళ్లు పథకం, న్యూ రేషన్ కార్డు ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారుల లిస్ట్ చదివి వినిపించారు. హసన్ పర్తి డిప్యూటీ తాహసీల్దార్ స్పెషల్ ఆఫీసర్ ఎమ్ డి రహీమ్ పాషా, ఇంచార్జి ఎంపీడీవో కర్ణాకర్ రెడ్డి,ఏ ఇ ఓ కల్పనా, ఇంచార్జి పంచాయతీ సెక్రెటరీ సంతోష్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని వివరించారు. విడతల వారీగా ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందన్నారు .రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వివరించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా గ్రామంలో భూమిలేని వారందరికీ అందే విధంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మాట్లాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పేసరు శ్రీనివాస్ రెడ్డి,గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆళ్ల దేవేందర్,ఆకారపు రాజు, కొడెపాక నరేష్,అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్,వివిధ పార్టీల నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో క్రీడా పోటీలు ప్రారంభం..



**జమ్మికుంట, జనవరి 23( మన వార్త ప్రతినిధి):**
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో క్రీడా పోటీలు గురువారం ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి రమేష్ తెలిపారు. ఈ పోటీలు రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటిరోజు చెస్, క్యారం, షటిల్ పోటీలను విద్యార్థులకు వేరువేరుగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి రమేష్, కిరణ్ కుమార్ ఉదయ్ కుమార్, రాజేందర్రం,శ్యామల,గణేష్,మాధవి,శ్రీనివాస్ రెడ్డి,రవీందర్,మమత,ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించేలా జిల్లా యంత్రాంగం కృషి చేయాలి




**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి**
అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం విశేషంగా కృషి చేస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం రోజు వలిగొండ మండలం నాతళ్లగూడెం , రామన్నపేట మండలం సిరిపురం , సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మూడవ రోజు కొనసాగుతోన్న ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) , ఇందిరమ్మ ఇళ్ల వంటి నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రజాపాలన గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని , అర్హులకు ఈ పథకాల కింద సహాయం అందించాలనేది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి రూ. 12,000 వేల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి , 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన గుంట భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజా పాలన గ్రామ సభలో అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమికి ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు. కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం , అలాగే కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల అనుగుణంగా కొత్త దరఖాస్తులు గ్రామ సభలో కూడా దరఖాస్తులను సమర్పించవచ్చని , ఆయా దరఖాస్తులను పరిశీలించి , అర్హులకు ప్రయోజనం చేకూరుస్తామని భరోసా కల్పించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం అధిక ప్రాధాన్యతనిస్తూ ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. లబ్దిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని , ఇది అర్హుల తుది జాబితా కాదని , కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని , అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలియజేయగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలి..




**-ప్రమాదవశాత్తు గాయపడిన సీనియర్ జర్నలిస్టు రాజశేఖర్ ను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి.**

**-నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు, సౌడమల్ల యోహన్, ఏ బూ సి సంపత్.**

**జమ్మికుంట, జనవరి 23( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ నియోజకవర్గం కమిటీ సమావేశం జమ్మికుంట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు యోహాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్టు లు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా దృష్టి సారించి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ పెద్దపెల్లి జిల్లా సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ బందెల రాజశేఖర్ ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుండి పడి కాలు కోల్పోయాడని అతనిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని గత ప్రభుత్వం 10 సంవత్సరాలు జర్నలిస్టుల కోసం ఎలాంటి సంక్షేమ పథకాలు గాని జర్నలిస్టు లు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టకుండా జర్నలిస్టులను అనేక ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పైన ప్రత్యేక దృష్టి పెట్టి జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డే రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు, సౌడమల్ల యోహాన్, ఏ బూసి సంపత్, వలపి రెడ్డి శ్రీనివాస్, ఎండి కాజా ఖాన్,దయ్యాల సుధాకర్, రచ్చ రవి, నాగపురి రాజు, విజయ్,రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు పోరాడుతాం...



**-ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..**

**వీణవంక, జనవరి 23, (మన వార్త):**
ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. వీణవంక మండలం చల్లూరు లో జరిగిన గ్రామ సభలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గురువారం పాల్గొని మాట్లాడుతూ ప్రజలు ఎన్ని దఫాలుగా దరఖాస్తులు పెట్టుకోవాలి....? ప్రతి దరఖాస్తుపై 30-40 రూపాయల ఖర్చు అవుతోందని, ఇది ప్రజలకు ఆర్థిక భారంగా మారిందని ఎద్దేవా చేశారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేయకపోవడం వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ పూర్తయిందని చెబుతున్నా, చల్లూరు గ్రామంలో 50 శాతం రైతులకు రుణమాఫీ ఇప్పటికి అమలు కాలేదని, రుణమాఫీపై ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే, రాష్ట్రవ్యాప్తంగా అందరికీ జరిగిన రుణమాఫీ వివరాలను శ్వేతపత్రం ద్వారా విడుదల చేయాలని కోరారు. 2 లక్షల రుణమాఫీ హామీ వెంటనే వెంటనే ఇంకా 50 శాతం మందికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వానకాలం, యాసంగి రైతు బంధు డబ్బులు ఇంకా అందలేదని, రైతులు ప్రభుత్వం తీరుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. రైతు భరోసా పథకాన్ని వానకాలం, యాసంగి కలిపి ఎకరానికి రూ. 15,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ లకు రూ. 6 లక్షల ఇళ్ల హామీ ఇస్తామని చెప్పి, ఇప్పటి వరకు అమలు చేయలేకపోయారని, ఇది మీ ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లను మంజూరు చేయాలని అన్నారు. రేషన్ కార్డుల విషయంలో ఆదాయం పరిమితి పెంచినా, అర్హులందరికీ కార్డులు అందడం లేదని, ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ముందు రూ. 4,000 పెన్షన్ హామీ ఇచ్చి అమలు చేయకపోవడం తగదని, ఇతర రాష్ట్రాల్లో పెన్షన్ అమలు జరుగుతున్నా, తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ప్రస్తుత ప్రభుత్వం మోసాలపై ఆధారపడి ప్రజలను విస్మరించిందని అన్నారు. ప్రజాసమస్యలను ప్రశ్నించే వారిపై అరెస్టులు చేయడం ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనం అని అన్నారు. మహిళల కోసం హామీ ఇచ్చిన మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. ప్రభుత్వం ప్రజల డబ్బులను దుర్వినియోగం చేయడం ఆపాలని, రైతులు, కూలీలు, పేదలు, మహిళల సమస్యలను పట్టించుకొని వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నమని, లేనిపక్షంలో ప్రజా పోరాటాలు మరింత ఉధృతంగా సాగుతాయి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మార్కెట్ చెర్మెన్ వాల బాలకిషన్ రావు, వీణవంక సింగల్ విండో చెర్మెన్ విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిపి రేణుక తిరుపతి రెడ్డి, మాజీ జడ్పీటీసీ మాడ వనమాల సాదవ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ఎంఏ నుంచి పగడాల జలంధర్ రెడ్డి బహిష్కరణ



**-టిఆర్ఎస్ఏంఏ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి** టిఆర్ఎస్ఏంఏ రాష్ట్ర శాఖ ఆదేశాలను నియమ నిబంధనలను ప్రతి సభ్యుడు పాటించాలని సభ్యులను సంఘం చూస్తూ ఊరుకోదని సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన పగడాల జలంధర్ రెడ్డిని టిఆర్ఎస్ఏంఏ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులను రాష్ట్ర టిఆర్ఎస్ఏంఏ నుంచి బహిష్కరిస్తున్నామని రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి తెలియజేశారు. భువనగిరి పట్టణ మదర్ తెరిసా హైస్కూల్లో గురువారం రోజు సాయంత్రం నిర్వహించిన జిల్లా టిఆర్ఎస్ఏంఏ ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి పాఠశాల వ్యవహర్త రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ నియమాలను టిఆర్ఎస్ఏంఏ రాష్ట్ర సంఘం నియమాలను పాటిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేయాలని అలా కాకుండా టిఆర్ఎస్ఏంఏ రాష్ట్ర కమిటీ నిబంధనలను పాటించకుండా వ్యతిరేక కార్యక్రమాలను నిర్వహిస్తున్న కారణంగా యాదాద్రి భువనగిరి జిల్లా టిఆర్ఎస్ఎంఏ అధ్యక్షులు పగడాల జలంధర్ రెడ్డిని బహిష్కరిస్తున్నామని రాష్ట్ర అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ఎంఏ అధికార ప్రతినిధి చింతల రామచందర్ , రాష్ట్ర కోశాధికారి కె. శ్రీకాంత్ రెడ్డి , ఉమ్మడి రాష్ట్రాల వ్యవస్థాపకులు అధ్యక్షులు కందాల పాపిరెడ్డి , ముఖ్య సలహాదారులు కే అనంతరెడ్డి , తుంగతుర్తి రంగారావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## 19 వ వార్డు లో వార్డు సభలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం. వైస్ చైర్మన్ షాహెద్



**కల్వకుర్తి జనవరి 23 మన వార్త ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో 19 వ వార్డు కౌన్సిలర్ %డ%మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్ మరియు మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం అలాగే మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ మహమూద్ పాల్గొని మన ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల సంక్షేమ పథకాల సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక వివరాలు మరియు కొత్తగా దరఖాస్తు చేసుకునే వారి నుంచి కూడా దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. అలాగే రేషన్ కార్డు లకు సంబంధించి మరియు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ఇంతటితో పూర్తయినట్టుగా కాదు దరఖాస్తులను నిరంతర ప్రక్రియ కింద మళ్ళీ కూడా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు కాలనీ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**



**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. గురువారం రోజు ఆయన ఆలేరు పట్టణం ఏఎన్ఆర్ గార్డెన్ లో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా సడక్ సురక్షా అభి యాన్– జాగ్రత్తను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విద్యార్థిని విద్యార్థులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రమేష్ కుమార్ , సీఐ కొండల్ రావు , ఎం వి ఐ ఆనంద్ శ్యాంప్రసాద్ , ఎం వి ఐ శ్రీకాంత్ , ఏ ఎం వి హర్షవర్ధన్ , డాక్టర్ భార్గవి , ఎస్ ఐ రజినీకార్ , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు నియమా నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా అతివేగంగా వాహనాలు నడుపుతూ అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని , వాహనాలు నడిపే సమయంలో తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడి కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని వాహనాలను నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని అన్నారు. తాగి డ్రైవింగ్ చేయొద్దని , మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడుపొద్దని తెలిపారు. విద్యార్థులతో డ్రైవింగ్ చేస్తే మీ తల్లిదండ్రులకు శిక్ష పడుతుందని తెలిపారు.

## కల్వకుర్తి మైనార్టీ బాలికల గురుకులలో ఉద్యోగ దరఖాస్తులకు ఆహ్వానం

**కల్వకుర్తిజనవరి 23 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఔట్ సోర్సింగ్ పద్ధతిన ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు పిజిటి బయో సైన్స్,టీజీటీ సైన్స్ పోస్టులకు అర్హత ఆసక్తి కలిగిన నిరుద్యోగ మహిళా అభ్యర్థినిల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్మయి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీజీటీ బయోసైన్స్ పోస్టుకు సంబంధిత సబ్జెక్టులో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది బీఈడీ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు అర్హులని తెలిపారు.టీజీటీ సైన్స్ పోస్టుకు సంబంధిత సబ్జెక్టు డిగ్రీతో పాటు బీఈడీ పూర్తిచేసి టెట్ పరీక్ష పాసైన మహిళా అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు.పూర్తి అర్హత ఆసక్తి కలిగిన నిరుద్యోగ మహిళ అభ్యర్థినిలు ఈనెల 30వ తేదీ లోపు కల్వకుర్తి మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 7331170833 , 9666959372 ఫోన్ నెంబర్లపై సంప్రదించగలరని ఈ సందర్భంగా ఆమె కోరారు.

## సుభాష్ చంద్రబోస్ 137వ జయంతి...



**జమ్మికుంట, జనవరి 23( మన వార్త ప్రతినిధి):**సుభాష్ చంద్రబోస్ 137 వ జయంతి వేడుకలు జమ్మికుంట ఘనంగా నిర్వహించారు.జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి వీధిలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆద్వర్యంలో చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా కొలకాని రాజు, మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ పూలదండ వేసి నివాళులు అర్పించారు,కొలకాని రాజు, జీడి మల్లేష్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ కి జయంతి తప్ప వర్ధంతి లేని ఏకైక స్వాతంత్ర్య వీరుడని,ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింస మార్గంలో స్వాతంత్ర్య సాధించాలని పోరాడుతుంటే కేవలం అహింస ద్వారా స్వాతంత్ర్యం సాధించలేమని సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చని నమ్మి ఆచరణలో పెట్టిన మహనీయుడు అని,దేశ యువత కి నాకు మీ రక్తాన్ని ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తానని,ఒక వ్యక్తి మరణించవచ్చు కానీ అతని ఆలోచన ఇంకో వంద మందికి స్ఫూర్తిని ఇస్తుందని యువతకు పిలుపునిచ్చారు అతని మరణం ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయిందని ఈరోజు తన పేరు మీద దేశవ్యాప్తంగా పరాక్రమ దివాస్ గా జరుపుకుంటున్నామని తెలిపారు,ఈకార్యక్రమంలో అప్పం మధు, మోడం రాజు ఇటుకాల స్వరూప,కొండ్ల నగేష్,రాచపల్లి ప్రశాంత్, నాగపురి విజయ్ గౌడ్ కేశ స్వరూప బూరుగుపల్లి రాము, శ్రివర్తి అఖిల్, శ్రీవర్తీ ప్రవీణ్,ఉడుగుల మహేందర్,కొలకాని అరవింద్, గట్టు రాకేష్,ముకుంద సుధాకర్, అప్పల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సయ్యద్ షా జలాలుద్దీన్ ఖాద్రి జమాలుల్ బహార్ మశూక్ ఏ రబ్బాని రహ్మతుల్లా అల్లై కృప అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నాం



**-మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్...**

**-అందరికి 469 వ ఉర్స్ దర్గా ఉత్సవాల శుభాకాంక్షలు...**

**హనుమకొండ జిల్లా జనవరి 23(మనవార్త ప్రతినిధి):**బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయం గురువారం సాయంత్రం గిలాఫ్ ను సమర్పించారు. వినయ్ భాస్కర్ మాట్లాడుతు భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తరపున, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా తరపున మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో సమర్పించారు ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇస్తోంది ప్రతీ ఏడాది లాగే ఈ ఏడాది దర్గాకు గిలాఫ్ పార్టీ తరపున, కేసీఆర్, కేటీఆర్ తరపున సమర్పిస్తున్నాం.బీఆర్ ఎస్ హయాంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇవ్వడంజరిగింది.పీఠాధిపతి శ్రీ నవీద్ బాబా, ఉభేద్ బాబా గారికి ధన్యవాదాలు అల్లా ప్రార్థనతో అందరికి మంచి జరగాలని ప్రార్థిస్తున్నాం.ఉర్సు కరీమాబాద్ దర్గా ఎంతో విశిష్టమైనదని , ప్రజలు కోరి మొక్కుతే కష్టాలు తీరుతాయనే విశ్వసం ఉంది కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ , హైదరాబాద్ నుంచి మైనారిటీ నాయకులు సోహెల్ షేక్ అబ్దుల్లా, గ్రేటర్ వరంగల్ డిప్యూటీ మేయర్ మసూద్ రిజ్వాన , బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు సోద కిరణ్, రంజిత్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో లబ్ది కోసమే కాంగ్రెస్ గ్రామ సభలు..



**-మాజీ జెడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు..**

**ఇల్లంతకుంట జనవరి: 23 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు గురువారం పోత్తూరు గ్రామంలో పాత్రికేయుల సమావేశంలో సిద్ధం వేణు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక రోజుకో కొత్త నాటకానికి తెరలేపుతుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందటం కోసమే కాంగ్రెస్ ప్రజాపాలన పేరుతో పనికి రాని గ్రామ సభలు నిర్వహిస్తుందని అన్నారు.అసలు ఒక్కో ఊరికి ఎన్ని ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తారో చెప్పలేని పరిస్థితిలో అధికారులు ఉన్నారని ఎంత మందికి ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు ఇస్తారో చెప్పడం లేదంటున్నారు.లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాల్సి ఉండగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే,నాయకులు తమ పార్టీ వాళ్ళకే సంక్షేమ పథకాలు అని బహిరంగంగానే చెపుతున్నారు.ఈ గ్రామ సభలతో ప్రజలకు ఒరిగేది ఏమి లేదు కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసమే ఈ గ్రామ సభలు నిర్వహిస్తున్నారని గ్రామ సభల పేరుతో కాలయాపన కాదు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టి గ్రామాల్లో నిరుపేదలు ఎవరైతే ఉన్నారో వారిని గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు,ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్న 2500ల ఊసేలేదు పోలీసు పహారా మధ్య గ్రామ సభలు నిర్వహిస్తున్నారు.లబ్ధిదారులు ప్రశ్నిస్తే బెదిరింపులకు గురిచేస్తున్నారని ఇదేనా ఇందిరమ్మ పాలన అంటే,ఇదేనా ప్రజా పాలన అంటే అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధం శ్రీనివాస్,పట్నం శ్రీనివాస్ గుంటి మధు,పట్నం మహేందర్,బండారి మహేష్,ఆకుల రవి,పట్నం కరుణాకర్,గుంటీ తిరుపతి,శ్రీధర్,తోడేటి సతీష్,పైడిపాల సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు 2025 అందుకున్న షేక్ కలీం..



**మల్కాజ్గిరి జిల్లా జనవరి 23 మనవార్త జిల్లా ప్రతినిధి అంతోని :**అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని మచ్చ బొల్లారం చెందిన షేక్ కలీం (కరాటే బ్లాక్ బెల్ట్) మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు 2025 అందుకున్నారు. షేక్ కలీం మాట్లాడుతూ. ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.సింగపూర్ మలేషియా కరాటే పోటీలలో మన తెలంగాణ రాష్ట్రం నుండి వెళ్లి మొదటి స్థానంలో నిలిచారు. వివిధ కాంపిటీషన్లలో 15 సార్లు విజయం సాధించారు.మచ్చ బొల్లారం డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు జావిద్. అఫ్జల్. పాల్గొన్నారు.

## ఆలేరు భువనగిరి నియోజక వర్గాలకు ప్రజలకు మౌలిక వసూలు



**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి**ఆలేరు , భువనగిరి నియోజకవర్గాలకు వ్యవసాయ భూములకు నీరు , రహదారులు , మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం రోజు భువనగిరి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. మంత్రి మాట్లాడుతూ నూతన మార్కెట్ కమిటీ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రైతాంగానికి కావాల్సిన నిధులు ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి , రైతులకు మేలు చేసే విధంగా మార్కెట్ యార్డ్ ల అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులతో అన్ని రకాల పంటలు పండించే విధంగా కమిటీ చైర్మన్ లు కష్టపడి పని చేయాలన్నారు. రైతులు ధైర్యంగా వ్యవసాయం చేసుకునేందుకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. మార్కెట్ కమిటీ యార్డ్ లకు గోడౌన్లు , కాంప్లెక్స్ , భవనాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన పంటలు ధాన్యం కొనుగోలు సెంటర్లు లో అమ్మిన మూడు రోజుల్లోనే రైతులు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. రైతులకు రుణమాఫీ కూడా చేయడం జరిగిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ రైతులకు సేవ చేసే భాగ్యం నూతన పాలకవర్గ సభ్యులకు దక్కిందని , బాధ్యతగా పనిచేసి మార్కెట్ కమిటీ అభివృద్ధి పై దృష్టి పెట్టాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో జిల్లా గణ నీయంగా ముందున్నారు. రైతు బాగుంటేనే , గ్రామాల అభివృద్ధి చెందుతాయని తెలిపారు. సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ గా ఇవ్వడం జరిగిందన్నారు.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకున్న పాలకమండలి పదవులు బాధ్యతతో నిర్వహించి అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. నాలుగు మండలాల్లో అత్యధికంగా వడ్లు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. చెరువులు కూడా నింపడం జరిగిందన్నారు. రైతులకు రుణ మాఫీ చేయడం కూడా జరిగిందన్నారు. లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ కొన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి , రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ , మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , మార్కెట్ కమిటీ చైర్మన్ కునుకుంట్ల రేఖ బాబురావు , వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్ , పాలకవర్గ సభ్యులు , కౌన్సిలర్లు , ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భారత ప్రజల స్ఫూర్తి కెరటం సుభాస్ చంద్రబోస్ జయంతి నేడు



**కల్వకుర్తి జనవరి 23 మన వార్తా ప్రతినిధి**

పదవులు కాదు ప్రజా శ్రేయస్సే ముఖ్యంస్థానికంగా ఉంటూ ప్రతి నిత్యం ప్రజల మధ్యలో ప్రజల కోసం ఎర్రోళ్ల రాఘవేందర్ స్వతంత్ర ఉద్యమంలో తన వీరోచిత పోరాటంతో బ్రిటిష్ పాలకులకు సింహ స్వప్నమై భారతీయుల స్వతంత్ర కాంక్షను ఎలుగెత్తి చాటిన దిరోధత్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర ఉద్యమంలో ఆయన పాత్ర మరుపు రానిది మరువలేనిదని అన్నారు. అనంతరం సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి పేదలకు పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సిలివేరు మాధవులు, రావుల కుమార్ గౌడ్, కాంటేకర్ వెంకటేష్. కావలి కుమార్, కాంటేకార్ తిరుమలేష్, సంగి మల్లేష్, సంగి శ్రీను, క్యామ మహేష్, విజయ నాయక్, యువజన సంఘం నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.